# పరిచయం

# 1 కొరింథీయులకు

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక అనేక ఇబ్బందులలో ఉన్న ఒక సంఘమునకు వ్రాయబడినది. కొరింథీలో ఉన్న సంఘము విభజన మరియు అవినీతి ప్రభావమునకు లోనైనది. సభ్యులు వివాహము, విగ్రహములకు అర్పించిన దానిని తినుట, ఆత్మీయ వరములు, మొదలైన ప్రశ్నలను గూర్చిన చింత కలిగినవారైయున్నారు. అలాగే వారు తమ పునరుత్థానమును గూర్చిన తప్పుడు బోధను బట్టి చింతాక్రాంతులైరి. అయిననూ పౌలు వారిని "కొరింథీలో ఉన్న దేవుని సంఘమా" అని పిలుస్తున్నాడు. వారు అనేక సమస్యలను కలిగియున్న సభ్యులైన విషయము ప్రక్కనబెడితే వారు క్రీస్తు సంఘమై ఉన్నారు, వారి సమస్యలకు దేవుడిచ్చిన పరిష్కారమునుండి నేడున్న సంఘమును ఇబ్బంది పెడుతున్న సమస్యలను ఎలా ఎదుర్కొనవలెనో క్రైస్తవులు నేర్చుకొనవచ్చును.

దేవుడు సంఘమునకు ఇచ్చిన సూచనలు అర్థము చేసుకొనుటకు ఒకడు ఖచ్చితముగా ఈ పుస్తకము యొక్క పూర్వ చరిత్రకు వెళ్ళవలెను.

## గ్రంథకర్త

ఈ పుస్తకము పౌలుచే వ్రాయబడినట్టు ఆపాదించబడినది, వాస్తవానికి పౌలుచే వ్రాయబడిందని విశ్వవ్యాప్తంగా మరియు విశాల భావాలుగల ఉదార పండితులచే[1] అంగీకరింపబడిన నాల్గు పత్రికలలో (రోమీయులకు మరియు గలతీయులకు) 1 మరియు 2 కొరింథీ పత్రికలు ఉన్నాయి.

"దేవుని చిత్తమువలన యేసు క్రీస్తు యొక్క అపొస్తలుడను" అని పౌలు తనను గురించి తాను చెప్పుకొన్నాడు. అపొస్తలుల కార్యములు 9:1-19లో పౌలు యొక్క పిలుపును గురించి ప్రారంభముగా వివరించబడెను, మరియు పౌలుచే[2] తరుచుగా క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడింది. తరుచుగా పౌలు తనను గురించి "అపొస్తలుడు" అని చెప్పుకొన్నాడు. "అపొస్తలుడు" (*apostolos*)[3] - అనే మాటకు "పంపబడినవాడు"[4] అని అర్థం. ప్రత్యేకించి పౌలు అన్యజనులకు అపొస్తలుడు.[5] కొరింథీయులకు వ్రాసిన 2వ పత్రికలో పౌలు తాను కూడ యేసుచే పిలువబడిన తక్కిన 12 మంది అపొస్తలులవలే వారితో సమానమైన వాడని సూచించాడు.[6]

పౌలు తన జతపనివారిని గురించి యితర స్థానిక సంఘములకు తెలిపిన శుభ వచనములో తెలిపినట్టే, కొరింథీ సంఘమునకు తెలిపిన శుభవచనములో సొస్తెనేసును చేర్చాడు. బహుశ తను 18:17లో గుర్తు చేసిన వ్యక్తులు సహ గ్రంథకర్తలు కారు; కానీ తన యొక్క విశ్వాసమును మరియు సందేశమును అంగీకరించినవారై ఉండుటనుబట్టి వారిని పేర్కొనియుండవచ్చు.

## పొందినవారు

ఏథెన్సునుండి సుమారు 50 మైళ్ళ పశ్చిమాన ఉన్న కొరింథీ పట్టణములోని సంఘమునకు వ్రాయబడినది.

### కొరింథీ పట్టణము

కొరింథీ అనునది రోమా ప్రాంతమైన అకయకు రాజధాని అనగా "భూసంధినుండి నాల్గు మైళ్ళ దూరంలో సరిహద్దులో [దక్షిణాన] ఈ పట్టణం శక్తిమంతమైన స్థానాన్ని ఆక్రమించుకొనెను. ఈ పట్టణం పెలోపొనిస్స్‌తో గ్రీకు ముఖ్య పట్టణాన్ని కలిపెను."[7] ఏథెన్స్ జ్ఞానమునకు ప్రసిద్ధిగాంచినదైయుండగా కొరింథీ వాణిజ్యానికి ప్రసిద్ధిగాంచినది.

> ఈ ప్రాంతము మిలటరీపరముగా మరియు వాణిజ్యపరముగా కూడ కీలకమైనది. ఇటాలి మరియు ఆసియాల మధ్యగల భూభాగమును మరియు అలాగే Lechaeumకు మైళ్ళ ఉత్తరముగా మరియు కెంక్రేయకు 5.1 మైళ్ళ తూర్పుగా రాకపోకల రద్దీని నియంత్రించేది. …
>
> … మొదటి శతాబ్దమునాటికి, కొరింథీ దక్షిణ గ్రీసులో రాకపోకలకు ఒక వాణిజ్య కేంద్రముగా మారెను. క్రీడల పోటి, ప్రాముఖ్యతలో ఒలంపిక్ క్రీడలు తరువాత స్థానంలో ఉన్న ఇస్తమియన్ క్రీడలను నిర్వహించుటలో ప్రఖ్యాతిగాంచినది.[8]

క్రీ.పూ. 146లో గ్రీకు పట్టణమైన కొరింథీ రోమీయులచే నాశనం చేయబడింది. మరియు క్రీ.పూ. 44లో జూలియస్ సీసర్ తిరిగి దానిని రోమా కాలనిగా పునః నిర్మించేంతవరకు శిథిలమైన స్థితిలోనే కొనసాగింది. "రోమా కాలనీలు రోమా సంస్కృతి, మతము, భాష మరియు రాజకీయ వ్యవస్థగా, అలాగే పదవీ విరమణపొందిన రోమా సైనికులకు నివాస స్థలాలు యిచ్చుటకు ఏర్పాటు చేయబడ్డాయి."[9] ఈ పట్టణము తిరిగి నిర్మించబడినప్పుడు అది – కేలము రోమా సైనికులకు మాత్రమే కాక, రోమునుండి స్వతంత్రులైనవారు (బానిసత్వమునుండి), యూదులు మరియు రోమా సామ్రాజ్యమంతటినుండి వచ్చిన ప్రజలు స్థిరపడ్డారు.

ప్రాచీన పట్టణమైన కొరింథీ వ్యభిచారమునకు కేంద్రము. "వ్యభిచారము"ను మరొక మాటలో చెప్పునప్పుడు "కొరింథియనైజ్" అని అంటారు. మరియు "కొరింథీ అమ్మాయి" అనే పదమును "వ్యభిచారిణి" అనే పదానికి పర్యాయ పదముగా ఉపయోగిస్తారు.[10] నూతన నిబంధన కాలములో ఏ పట్టణమును గూర్చియైతే గ్రంథకర్త వ్రాస్తున్నాడో, "అది నాశనము చేయబడి, తిరిగి పునః నిర్మించబడింది; కాని పౌలు వాక్యము ప్రకటించిన ఈ పట్టణమునకు ఈ పదములు అన్వయించుటయనేది కొంతమట్టుకు సబబుగా లేదు (చూడు 1 కొరింథీయులకు 6:12ff.)."[11]

### కొరింథీలో ఉన్న సంఘము

పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణ సమయంలో కొరింథీలో ఉన్న సంఘము ఏర్పాటు చేయబడింది. లూకాను ఫిలిప్పీలో (అపొస్తలుల కార్యములు 17:11)[12] మరియు సీలను మరియు తిమోతిలను బెరయాలో (అపొస్తలుల కార్యములు 17:13, 14) విడిచిపెట్టిన తరువాత పౌలు ఒంటరిగా ఏథెన్సుకు వెళ్ళాడు. ఆయన ఏథన్సులో బోధించి (అపొస్తలుల

కార్యములు 17:16-33) మరియు అటు తరువాత కొరింథీకి వెళ్ళాడు (అపొస్తలుల కార్యములు 18:1). అక్కడ ఆయన తన సహ యూదులైన అకుల ప్రిస్కిల్లాలతో కలిసి, సువార్తను ప్రకటించుటలో తనకు తాను సహకరించుకొనుటకు డేరాలను కుట్టుచుండెను (అపొస్తలుల కార్యములు 18:2-4). సీలయు, తిమోతియు మాసిదోనియనుండి వెళ్ళిన తరువాత పౌలు డేరాలను కుట్టు తన పనిని విడిచి ఎక్కువ సమయం సువార్త ప్రకటించు పనిలో కొనసాగించాడు (అపొస్తలుల కార్యములు 18:5), ఎందుకనగా ప్రత్యేకముగా చూసినట్టయితే పౌలు మాసిదోనియాలోని సంఘమునుండి (2 కొరింథీయులకు 11:9; ఫిలిప్పీయులకు 4:15, 16 చూడుము) సహాయమును పొందియున్నాడు కాబట్టి తనను తాను పోషించుకొనుటకు తాను చేస్తున్న పనియైన డేరాలను కుట్టుట విడిచి దేవుని పనిలో కొనసాగాడు. పౌలు యొక్క ప్రసంగాలు ఎంతో ప్రభావవంతముగా ఉండేవి: సమాజమందిరపు అధికారియైన క్రిస్పు బాప్తిస్మము పొందెను. మరియు "కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి" (అపొస్తలుల కార్యములు 18:8).

అయిననూ పౌలు ఆ ప్రదేశములో ఇంకను భయపడుతునే ఉండెను. ఆయన తరువాత యిలా వ్రాశాడు, "మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణుకుతోను మీ యొద్దనుంటిని" (1 కొరింథీయులకు 2:3). అయినను తాను దాడికి గురికాదని వాగ్దానం చేస్తూ ప్రభువు యిలా అన్నాడు, "ఈ పట్టణములో నాకు బహు జనమున్నది" (అపొస్తలుల కార్యములు 18:9, 10). యూదులనుండి వస్తున్న వ్యతిరేకతను ఎదుర్కొంటూ పౌలు కొరింథీలోనే ఒకటిన్నర సంవత్సరములు పనిచేయుట కొనసాగించెను (అపొస్తలుల కార్యములు 18:1, 11, 18). తరువాత ఆయన ఏథెన్సు మీదుగా అంతియొకయలోని సిరియాకు ఎఫెస్సు పట్టణం మీదుగా తిరిగి వచ్చెను. అక్కడ ఆయన అకుల ప్రిస్కిల్లాలను విడిచి, మరలా వస్తానని వాగ్దాము చేసి (అపొస్తలుల కార్యములు 18:18-21), తన రెండవ సువార్త ప్రయాణం ముగించునట్టుగా కైసరయకు వెళ్ళిపోయెను (అపొస్తలుల కార్యములు 18:22).

## కాలము

కొరింథీలో పౌలు యొక్క పని కాలమును, "గల్లియోను అకయకు అధిపతిగా" (అపొస్తలుల కార్యములు 18:12) ఉన్నాడు అన్న వాస్తవాన్నిబట్టి నిర్ణయించవచ్చు. గల్లియోను క్రీ.శ. 50 లేక 51[13] శతాబ్దములో అకయకు అధిపతిగా నియమించబడినట్లుగా ప్రపంచ రికార్డులు తెలియజేస్తున్నాయి. అయితే పౌలు కొరింథీలో తన పనిని సుమారు క్రీ.శ. 50-52 మధ్యకాలంలో చేసియుండవచ్చు.[14]

పౌలు యొక్క మూడవ సువార్త ప్రయాణ కాలములో పౌలు తన యొక్క రెండు యాత్రల ముగింపు సమయంలో ఎఫెసీయులకు తాను చేసిన వాగ్దానము నెరవేరుస్తూ (అపొస్తలుల కార్యములు 18:21) ఎక్కువ సమయాన్ని ఎఫెసులోనే గడిపాడు. అపొస్తలుల కార్యముల పుస్తకము ఏథెన్సులో పౌలు యొక్క పనిని గూర్చి చెప్పుటకు ముందుగా అపొల్లో యొక్క పనిని గూర్చి, "అలెక్సంద్రియలో పుట్టిన అపొల్లో అను ఒక యూదుడు. ఎఫెసుకు వచ్చెను ... అతడు విద్వాంసుడును లేఖనములయందు" ప్రవీణుడునై యుండెను. అతడు, "యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి, బోధించుచు" ఉండెను, అయితే "యోహాను

బాప్తిస్మము మాత్రమే తెలిసికొనినవాడై" ఉండెను (అపొస్తలుల కార్యములు 18:24, 25) వివరించుచున్నది. ఎఫెసులో, అపొల్లో సమాజపు మందిరములో మాట్లాడెను. "ప్రిస్కిల్ల అకులయు విని, అతని చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి" (అపొస్తలుల కార్యములు 18:26). అక్కడనుండి అపొల్లో ఎఫెసులో ఉన్న సహోదరుల యొక్క సహకారముతో అకయకు, బహుశ కొరింథీకు వెళ్ళెను (అపొస్తలుల కార్యములు 18:27, 28). 1 కొరింథీయులకు 1:12; 3:6; 4:6లో కొరింథీలోని అతని పనిని గురించి సూచించబడింది. పౌలు 1 కొరింథీయుల పత్రిక వ్రాసినప్పుడు అపొల్లో కొరింథీలో లేడు (16:12 చూడుము).

ఎఫెసులో పౌలు యొక్క మూడు సంవత్సరాల కాలము ముగింపునందు (అపొస్తలుల కార్యములు 20:31), ఆయన కొరింథీలో ఉన్న సంఘమునకు ఈ లేఖ వ్రాసాడు (1 కొరింథీయులకు 16:8). ఆయన ఎఫెసులో పనిని ముగించిన తరువాత, తాను సమర్పించిన కానుకలను యెరూషలేములోని పరిశుద్ధులకు యిచ్చుటకు సిద్ధపడుతున్నాడు (1 కొరింథీయులకు 16:1, 2). 2 కొరింథీయులకు (8; 9 అధ్యాయాలు) మరియు రోమీయులకు వ్రాసిన (15:25–28) రెండు లేఖన భాగాలు ఈ చందాను గూర్చి తెలియజేస్తున్నాయి. అపొస్తలుల కార్యములు 24:17లో పౌలు దీనిని గూర్చి ఫెలిక్స్ ముందు మాట్లాడెను.

కాబట్టి, క్రీ.పూ. 50 నుండి 52 వరకు, కొరింథీలో ఉండిన తరువాత, ఎఫెసులో మూడు సంవత్సరములు గడిపిన తరువాత పౌలు క్రీ.శ. 55[15]లో ఎఫెసులో నుండి తన మూడవ సువార్త ప్రయాణ కాలములో కొరింథీయులకు మొదటి పత్రిక వ్రాసాడు.

పౌలు కొరింథీలో ఉన్న సహోదరులకు మొదటిగా ఒక పత్రిక వ్రాసాడు (1 కొరింథీయులకు 5:9). 1 కొరింథీయులకు పత్రిక వ్రాసిన కొన్ని నెలల తరువాత పౌలు కొరింథీయులకు రెండవ లేఖను వ్రాసాడు. బహుశ 1 మరియు 2వ పత్రిక మధ్య వారికి బాధను కలిగించు మరొక లేఖ కూడ వ్రాసియుండవచ్చు (2 కొరింథీయులకు 7:8).[16] 1 మరియు 2 కొరింథీ పత్రికలతో కలిపి పౌలు మొత్తముగా కొరింథీలోని సంఘానికి నాలుగు పత్రికలను వ్రాసియుండవచ్చు.[17]

## సందర్భము

పౌలు ఎందుకు వ్రాశాడు, అతడు చేసినది ఎందుకు చేశాడు?

### చారిత్రిక నేపథ్యం

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక మూడు కారణాలనుబట్టి ప్రేరేపింపబడింది: (1) "క్లోయే ఇంటివారు" కొరింథీ సంఘములో ఉన్న విభేదాలను గూర్చి పౌలుకు చెప్పుటకు కొరింథీనుండి వచ్చియుండాలి లేదా అక్కడ విభజనను గురించి పౌలుకు వ్రాసియుండాలి (1:11). (2) కొరింథీ నుండి స్తెఫను, ఫొర్మూనాతు, మరియు అకాయి అనువారు వచ్చియుండాలి (16:17) – సంఘములో వివిధ సమస్యలపై పౌలు యొక్క కోణమేమిటో తెలుసుకొనుటకు సంఘమునుండి ఒక లేఖను తెచ్చిరి (7:1). (3) యెరూషలేములోని పేద క్రైస్తవుల సహాయార్థము సంఘము చందాను పోగుచేయుటలో పాల్గొనవలసిన అవసరముందని,

ఆయన దానికొరకు వారిని దర్శించనున్నాడని తెలుసుకోవాలని కోరుకొన్నాడు (4:18-21; 16:1-9).

**మానసిక సన్నివేశం**

1 కొరింథీయులకు పత్రిక వ్రాసినప్పుడు అపొస్తలుడైన పౌలుకును మరియు కొరింథీ సంఘమునకు గల సంబంధమేమిటి? ఆ సమయములో పౌలు ఆ సంఘమును గూర్చి ఏమనుకొనుచున్నాడు. మరియు వారు ఇతని గూర్చి ఏమనుకొనుచున్నారు.

2 కొరింథీయులకు పత్రిక వ్రాసినప్పుడు, సాధ్యమైనంత రీతిలో పౌలు యొక్క అధికారాన్నే ప్రశ్నిస్తూ, అతనిని అన్ని విషయాలలో తక్కువ చేసినటువంటి వ్యతిరేకతలను ఎదుర్కొంటున్నాడు. ఏదిఏమైనప్పటికి కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలోని పౌలు యొక్క మాటలలో ఏ శత్రుత్వమును కానరాదు, ఆయన వారికి శత్రువుగా ఈ పత్రికను వ్రాయలేదు కానీ వారిని తన "ప్రియమైన పిల్లలుగా" పరిగణిస్తూ సువార్త ద్వారా వారికి తండ్రివలె ఈ పత్రికను వ్రాస్తున్నాడు. వారిని "సిగ్గుపరచుటకు" కాదు కాని వారికి "బుద్ధి చెప్పుటకే" ఈ మాటలు వ్రాసెను (4:14-16). ఒక మంచి తండ్రివలే, ఆయన వారిని ఘనపరచుటకైన కొన్ని మార్గాలను వెతికాడు అలాగే మరికొన్ని ఇతర విషయాలలో ఆయన వారిని మెచ్చుకోలేనని చెప్పాడు (11:2, 17, 22). వాస్తవానికి, ఆయన వారిని ప్రేమిస్తున్నాను అని చెప్పిననూ (16:24) మరియు "సహోదరులారా" అని పిలిచిననూ (1:10) మరయు "ప్రియమైన" (10:14), మరియు "ప్రియమైన సహోదరులారా" (15:58) అని పిలిచిననూ ఆయన వారి యొక్క నైతిక మరియు సిద్ధాంత పరమైన తప్పులను సరిచేయుటకే పౌలు తన పత్రికలో ఎక్కువ సమయం గడిపాడు. అయినప్పటికీ, కొరింథీ సంఘము క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రాథమిక సిద్ధాంతములలో కొనసాగుతూ విశ్వసించుచున్నారని పౌలు గుర్తించాడు (11:2; 15:1, 2).

లోపలదాగియున్న ఈ దురహంకారము అనే ఈ సమస్య ఇతర సమస్యలకు కారణమాయెను (ఉదాహరణకు, 4:6, 7; 5:2; 8:1, 2; 13:4 చూడుము). కొరింథీయులు తమ జ్ఞానమునుబట్టి, ఐశ్వర్యమునుబట్టి (4:7, 8 చూడుము) దురహంకారము, వారి సహనము, మత జ్ఞానం, ఆత్మీయ వరములను బట్టి పౌలును విమర్శించుట లేదా పౌలు అధికారాన్ని ప్రశ్నించుట (4:18-21) ద్వారా బహుశ వారి యొక్క అతిశయము లేదా దురహంకారము వ్యక్తమైయుండవచ్చు (4:3-5), అలాగే సంఘము - "తమకు నచ్చినట్లు నడుచుకొనుట" ద్వారా కూడ అట్టిది బహిర్గతమైయుండవచ్చు. యితర సంఘాలకు అన్వయించే సూత్రాలే కొరింథీలోని సంఘమునకు అన్వయిస్తాయి. నొక్కి చెప్పుటద్వారా ఈ భావాలను వ్యతిరేకించాడు (4:17, 17:17, 14:33; 16:1, 2 చూడుము). సంఘము తన సూచనలు పాటించాలని ఖచ్చితముగా పౌలు ఆశించాడు.

**ఉద్దేశము మరియు చర్చనీయాంశం**

1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక యొక్క ప్రాథమిక ఉద్దేశములు (1) సంఘము అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు, (2) సంఘములోని సమస్యలను సరిచేయుటకు, మరియు (3) యెరూషలేములో ఉన్న కొరింథీలోని సంఘ సభ్యులను పేదరికములో ఉన్న

పరిశుద్ధులకు సహాయము చేయునట్టుగా సిద్ధపరచుటకు. 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక యొక్క చర్చినీయాంశమేమనగా, "శ్రమపడుచున్న సంఘమునకు దేవునియొక్క పరిష్కారములు" అని పేరు పెట్టవచ్చు.

## విషయం

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక పౌలు చర్చించిన అనేక సమస్యలు మరియు అంశములచే ఏర్పాటు చేయబడింది. వాటి మూలమునుబట్టి, రకాన్నిబట్టి క్రమమైన విధానములో వాటిని ఐదు వర్గాలుగా విభజించవచ్చు:

(1) కొరింథీలోని విగ్రహారాధికుల వాతావరణమునకు సంబంధించిన సమస్యలు: వారి అతిశయం, జ్ఞానం మరియు అవినీతిని బట్టి విభజించబడ్డారు (1:10–6:20).

(2) క్రైస్తవ్యము మరియు విగ్రాహారాధనకు సంబంధించిన కొన్ని ప్రశ్నలవలన కలిగిన సమస్యలు. కొన్ని ప్రశ్నలు వివాహానికి చెందినవైతే మరి కొన్ని విగ్రహాలకు అర్పించిన వాటిని తిను విషయములో క్రైస్తవులు ఎలా స్పందించాలో అనేవాటిని గూర్చినవి (7:1–11:1).

(3) క్రైస్తవుల బహిరంగ ఆరాధనను గూర్చిన సమస్యలు. స్త్రీలు ముసుకు వేసికొనుట ప్రభురాత్రి భోజనమును క్రమముగా ఆచరించుటను గూర్చినది (11:2–34). ఆత్మీయ వరమును గూర్చిన ప్రశ్నలకు సమాధానములు కూడ ఇవ్వబడినాయి (12:1–14:40).

(4) క్రైస్తవ సిద్ధాంతములకు సంబంధించిన ప్రశ్నలు – ప్రత్యేకంగా, పునరుత్థానము (15:1–58).

(5) క్రైస్తవ ఆచరణ గూర్చిన ఒక ప్రశ్న – యెరూషలేములో ఉన్న పరిశుద్ధులకు చందాను పోగుచేయుట (16:1–9).

---

సూచనలు

[1]"విశాల భావముగలవారైన తత్వవేత్తలు" అని బైబిల్ యొక్క ఆత్మావేశమును మరియు కొన్ని బైబిల్ ప్రథమ సిద్ధాంతముల విషయంలో సందేహము వ్యక్తపరుచువారు. అవేవనగా, క్రీస్తు దేవత్వము, కన్య గర్భము దాల్చుట, అద్భుతముల వాస్తము, మరియు క్రీస్తు పునరుత్థానము. S. J. Hafemann, "వాస్తవానికి 1 కొరింథీయులకు పౌలు వ్రాసాడనుట ఎన్నడు వ్యతిరేకించబడలేదు" అని చెప్పుచూ, పౌలు ఈ పత్రికను 90వ శతాబ్దము మరియు ప్రారంభ యుగములో 2వ శతాబ్దములో వ్రాయబడినట్లు ఆధారమును చూపెను. (S. J. Hafemann, "Corinthians, Letters to the," in *Dictionary of Paul and His Letters,* ed. Gerald F. Hawthorne and Ralph P. Martin [Downers Grove, Ill.: InterVarsity Press, 1993], 175.) [2]అపొస్తలుల కార్యములు 22:6–21; 26:1–18. [3]రోమీయులకు 1:1; 2 కొరింథీయులకు 1:1; గలతీయులకు 1:1; ఎఫెసీయులకు 1:1; కొలొస్సయులకు 1:1; 1 తిమోతి 1:1; 2 తిమోతి 1:1; తీతు 1:1. పౌలు 2 కొరింథీయుల పత్రికను వ్రాయుటకుగల కారణము తన అపొస్తలత్వమును నిరూపించెను. [4]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., "Apostle, Apostleship," in *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 30. వాస్తవానికి, "అపొస్తలులు" అనే పదము క్రొత్త నిబంధనలో యేసుచే ఎన్నుకొనబడిన పన్నెండు మంది శిష్యులకు వర్తించును. యూదా చనిపోయిన తరువాత మత్తయి – అలాగే పౌలు ఈ అపొస్తలులలో, ఒకడు, కానీ ఇది క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన పనిపై పంపబడినవారు అని ఒక విశాలమైన భావము కలదు. అపొస్తలుల కార్యములు 14:4, 14; రోమీయులకు 16:7. ఫిలిప్పీయులకు 2:25లో అపొస్తలస్ అనే రూపము "దూత" గా తర్జుమా చేయబడెను. [5]అపొస్తలుల కార్యములు 26:17, 18; గలతీయులకు 2:7–9 చూడుము. [6]2 కొరింథీయులకు 11:5; 12:12. [7]James Hastings, "Corinth," in *Dictionary of the Bible,* rev. and ed. Frederick C. Grant and H. H. Rowley (New York: Charles Scribner's Sons, 1963), 176. "పిలిపోన్సి" అనునది గ్రీసు దేశము యొక్క దక్షణభాగము, పర్వతాలు కలిగిన ద్వీపకల్పం కొరింథీ ఉన్న ప్రదేశమైన ఇస్తుమస్ ద్వారా ఉపఖాండాకు ఆనుకొనియుంది.

[8]Hafemann, 172. [9]Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 16. [10]D. A. Carson, Douglas J. Moo, and Leon Morris, *An Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1992), 263.

[11]Ibid. [12]లూకా యొక్క ఈ మాటలలో, ప్రథమ పురుషునినుండి (అనగా “మేము” 16:11, 13, 16), త్రివ్రీయ పురుష అయిన (“వారు”) కు మార్చబడింది. [13]Scott Nash, “Gallio,” in *Eerdmans Dictionary of the Bible,* ed. David Noel Freedman (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 200), 481. [14]కాలక్రమ పట్టికను అనుసరించి ఈ తేదిని యివ్వడం జరిగింది. F. F. Bruce, *Paul - Apostle of the Heart Set Free* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 475. [15]Oster, 15. 1 కొరింథీయుల పత్రిక వ్రాయటానికి ఇవ్వబడిన సమయం – సుమారు క్రీ.శ. 54–57 మధ్య ఉండవచ్చు (H. Wayne House, *Chronological and Background Charts of the New Testament* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1981], 16) (D. Edmond Hiebert, *An Introduction to the Pauline Epistles* [Chicago: Moody Press, 1954], 113). [16]2 కొరింథీయులకు 7:8, 1 కొరింథీయుల పత్రికను సూచిస్తుందని కొందరు సమాధానం. నేడు చాలా మంది తత్వవేత్తలు అది మరొక పత్రికను గూర్చి సూచిస్తూ ఉందని విశ్వసించుచున్నారు. కొన్నిసార్లు ఈ కనిపించని పత్రికలను “కన్నీటి పత్రిక” అని లేదా “కఠిన పత్రికలు” అని సూచించబడింది. [17]ఈ నాలుగు పత్రికలు “A కొరింథీ పత్రిక” (2 కొరింథీయులకు 5:9లో మాట్లాడబడిన పత్రిక) గాను; “B కొరింథీ పత్రిక” (1 కొరింథీయులకు పత్రిక), “C కొరింథీ పత్రిక” (2 కొరింథీయులకు 7:8లో సూచించబడిన పత్రిక; 7:9–12; 2:3, 4 చూడుము), మరియు “D కొరింథీ పత్రిక” (2 కొరింథీ పత్రిక). (ఇదే పద్ధతి Carsonలోను మరియు Moo మరియు Morris, 265–72లో ఉపయోగించబడింది.)